

# నిర్ణయం

చిగురుపాటి సుధారాణి

'అమ్మా' అని పిలిచాడు అప్పుడే ఆఫీసునుంచి ఇంటికొచ్చిన సిద్ధార్థ బూటులేసులు విప్పుతూ.

వంటింట్లో కొడుక్కిష్టమని పకోడీ చేస్తున్న అన్నపూర్ణమ్మగారు కొడుకు పిలుపు విని "ఏమిట్రా నాన్నా!" అంటూ వచ్చారు.

ఆవిడకు పెళ్లయిన పదేళ్లకు లేకలేక పుట్టిన సిద్ధార్థంటే ప్రాణం. అందుకే ఆమె కొడుకుని నాన్నా అని పిలుచుకుంటుంది.

"రేపు రాత్రికి నా ఫ్రెండు పెళ్లమ్మా! నేను తప్పక వెళ్లా" లంటూ బట్టలు సర్దుకోసాగాడు.

"ఆ ఫ్రెండూ ఈ ఫ్రెండూ అంటూ వెళ్లటమేగానీ మనం చేసుకునే పనిలేదు" అంది రవ్వంత కోపంగా అన్నపూర్ణమ్మగారు.

"నీకెప్పుడూ నా పెళ్లి ధ్యాసే" అని విసుక్కుంటూ భుజం మీద టవల్ వేసుకుని బాత్రూంలో దూరాడు.

తల్లి పెట్టిన పకోడీ నములుతూ—

"పార్కు దగ్గరికి వెళ్లి నాన్నగారికి ఊరువెళుతున్నానని చెప్పి వచ్చాను. నేను లేనుకదాని మందులు మాని వేయవద్దని" అని అభిమానంతో చెప్తున్న హెచ్చరికకు ఆమె కళ్లు చెమ్మగిల్లాయి. "అలాగే నాన్నా! జాగ్రత్తగా వెళ్లిరా" అంది.

పెళ్లికూతురిదీ— పెళ్లికొడుకుదీ ఒకే ఊరవడంతో వాళ్లుండే ఆపల్లె చేరేసరికి తెల్లవారుఝాము అయ్యింది.

లాలిత్యాన్ని సంతరించుకుని కొబ్బరాకుమీద నుంచి జారే తుషార బిందువు.. అప్పుడే వస్తున్న ప్రత్యూష కిరణాల తాకిడికి— విశ్లేషణ చెంది తెల్లగా మెరుస్తూ మెల్లగాజారుతూ చక్కిలి గింతలు పెడుతోంది.

అప్పటికే లోగిళ్లల్లో కళ్లాపి జల్లి రంగవల్లులు దిద్దారు. పట్నం జీవితంలో ఆడపిల్లలు ముగ్గులొదిలేశారు కాని, ముగ్గులు వెయ్యటంకూడా ఒక కళే అని ఆలోచిస్తూ నడుస్తున్న తను చటుక్కున ఆగిపోయాడు.


ముత్యమంతా పసుపు ముఖమంత ఛాయ... బాపూ ఊహల సుందరి కృష్ణశాస్త్రి పద కవితలా.. అన్నమాచార్య కీర్తన పాడుకుంటూ ముగ్గు వేస్తున్న ఓ యువతి కళ్లముందు సాక్షాత్కరించింది. ప్రత్యూషం చిలిపిగా అల్లరి చేస్తూ ఆమె శరీరాన్ని స్పృశిస్తోంది. ఓ కిరణం ఆమె ఎర్రటి ముక్కు పుడకపై పడి తళుక్కుమని తన జీవితానికి సార్థకత సంతరించుకుంది. సిద్ధార్థ సర్వమూ మరచి భావుకతలోకి వెళ్లిపోయాడు.

“ఎవరింటికి వచ్చావు బాబూ”! అన్న పలకరింపుతో ఈ లోకానికి వచ్చి ఎదురుగా చూశాడు ఆమె లేదక్కడ. నిరుత్సాహంతో పెళ్లివారింటి అడ్రస్ అడిగాడు. అతని మనసంతా అవ్యక్తానందంతో నిండిపోయింది. మనసులో సున్నితపు గిలిగింత. భాషలో పొందుపరచలేని భావన అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. తన ఫ్రెండ్ రమేష్‌ని ఆ అమ్మాయి వివరాలడగాలని ఉవ్విళ్లూరాడు. కాని అతని చుట్టూ ఎప్పుడూ ఎవరో ఒకరు వుంటూ అతనికి అవకాశం దొరకనీయలేదు. ఆ రాత్రి ఒంటిగంటకు ముహూర్తం. సిద్ధార్థ ఈ లోకంలో లేడు. ఆ అమ్మాయి ముగ్ధమనోహర రూపం అతన్ని అలౌకిక స్థితిలో వుంచింది.

రాత్రి భోజనాలయినాక డాబామీద మడత మంచం మీద పడుకుని కొబ్బరాకుల మధ్యలోంచి నీలాకాశంలో నక్షత్రాలతో పాటు మనసులో ప్రత్యూషవేళ చూసిన ఆ ముగ్ధరూపాన్ని కూడా నెమరేస్తున్నాడు

పెళ్లి భజంత్రీల శబ్దంతో ఈ లోకంలోకి వచ్చాడు. పెళ్లికొడుకు పెళ్లి మంటపం మీద కూర్చుని పూజ చేస్తున్నాడు. పెళ్లి తతంగం ఉత్సాహంగా తిలకిస్తున్న సిద్ధార్థ కళ్లు ఆనందంతో తళుక్కుమని మెరిశాయి. అలా కనిపించి ఇలా మాయమయిన ఆ అందం పెళ్లికొడుకుతో ఏదో మాట్లాడుతూ కనిపించింది. ఉద్వేగం ఆపుకోలేక మండపం దగ్గరకు వెళ్లేసరికి ఆమె అక్కడ్నించి వెళ్లిపోయింది. అయినా అతనాగలేదు. పూజారి చెప్పిన మంత్రాలను ఉచ్ఛరిస్తున్న రమేష్‌ని తట్టి “ఎవరామె?” అని ప్రశ్నించాడు.

గెలుపు



“ఈరోజు కోర్టులో నేను వాదించిన కేసు గెల్చిందే పంకజం” లాయర్ పరంధామం ఆనందంగా తన భార్యతో అన్నాడు.
ఉదయం ఇంట్లో నాతో పోట్లాడి మరీ వెళ్ళారుగా! గెలవక ఏం చేస్తారు? రోజూ అలానే వెళ్ళండి అన్నది భార్య పంకజం మండిపడుతూ.

యు. చిట్టిబాబు

పెళ్లి బాజాల సందడిలో అతనికి వినపడక “ఏమిటి సిద్ధార్థా”? అన్నాడు. అతని చెవి దగ్గరకు వంగి ‘ఇప్పుడు నీతో మాట్లాడిందే, ఆమెవరు’? ఎంత దాచినా దాగని ఉత్సుకత. రమేష్ తెల్లబోయాడతని ప్రశ్నకి. వాళ్ళిద్దరి పరిచయపు వయస్సు అయిదేళ్లు. ఆడ పిల్లలకు దూరంగా ఋష్యశృంగుడిలా వుండే సిద్ధార్థ తను పెళ్లిపీటల మీద వున్నాననయినా పట్టించుకోకుండా ప్రక్కకి లాగి అడుగుతున్నాడంటే... ఆశ్చర్యం కలగక ఏమవుతుంది. అతని ఆలస్యం భరించలేనట్టు

‘ఎవరామె’? అన్నాడు మళ్లీ.

“మీరా! మా బాబాయిగారి అమ్మాయి, నాకు చెల్లెలు” అన్నాడు.

“అలాగా” అంటూ హడావిడిగా పందిట్లో కలిసిపోయాడు. రమేష్‌ని పెళ్లిమండపం మీద కొచ్చిన పెళ్లికూతురు సిద్ధార్థ గురించి ఆలోచించనీయలేదు.

సిద్ధార్థ ఆ అమ్మాయికోసం పందిరంతా వెతుకుతున్నాడు. ఆమెని ఎలాగైనా పలకరించాలని ఆరాటపడుతున్నాడు. కొంచెం దూరంలో తన స్నేహితురాళ్లతో గలగల క్రిష్ణమ్మలా.... ఆమె.

పట్టులంగా... ఓణీతో అమాయకత నిండిన కళ్లతో.. స్నిగ్ధమైన చిరునవ్వుతో... వున్న ఆమెని చూస్తుంటే అతనికి ఉక్కిరిబిక్కిరిగా వుంది. వాళ్లదగ్గరకు వెళ్లి “మీలో మీరా ఎవరండీ?” అన్నాడు తెలియనట్టు.. అపరిచిత వ్యక్తి తన గురించి అడుగుతుంటే ఆశ్చర్యపోయిందా యువతి. ‘నేనేనండి. ఏంకావాలి’ అంది. ఈమని వీణ పలికినట్లయింది. “మిమ్మల్ని రమేష్ రమ్మంటున్నాడు” అన్నాడు తడబడుతూ. అన్నయ్య పిలిచాడని అటువైపు వెళ్లిపోయింది.

సిద్ధార్థ హైదరాబాద్ వెళ్లి తల్లిదండ్రులకు చెప్పటం... వాళ్లు కూడా మీరాని చూసి మెచ్చి పెళ్లి జరిపించడం క్షణాల్లో జరిగిపోయింది.

పరంధామయ్యా అన్నపూర్ణమ్మగార్లకి మీరా కూతురులేని లోటు తీరుస్తోంది. సిద్ధార్థకి ఆమెతో తన జీవితం ఉత్తేజం కలిగిస్తోంది. కాలం వేగంగా పరుగెడుతూ మరో మూడు సంవత్సరాల్ని తనలో కలుపుకొంది.

ఆరోజు ఆ ఇంట్లో ఆనందం తాండవించింది. దానికి కారణం సిద్ధార్థ తండ్రి కాబోతున్నాడు. ఇంకో ఎనిమిది నెల్లో ఆ ఇంట్లో మరో చిన్న సిద్ధార్థ రాబోతున్నాడనుకుంటేనే పరంధామయ్యా, పూర్ణమ్మగారు ఉత్తేజితులవుతున్నారు. ఇకమీరా సిద్ధార్థల సంగతి చెప్పనవసరంలేదు. ఆ రాత్రి మీరాని దగ్గరకు తీసుకుంటూ

“మీరా! ఈ సంతోష సమయంలో నీకేమన్నా ఇవ్వాలనిపిస్తోంది. నీకేం కావాలి” అని అడిగాడు ఆప్యాయంగా ఆమె ముంగురులను సవరిస్తూ. జవాబుగా సన్నగా నవ్వింది. పారిజాతం భువికి రాలిన అనుభూతి.

“నిజంగా మీరా! ఏమన్నా అడుగు” అన్నాడు.


“మీ ప్రేమ నా కెప్పుడూ ఇలాగే పంచాలి” అంది.

“నాటీ! నా జీవితమే నీదయినప్పుడు ఇంకా పంచడం ఏమిటి?” అన్నాడు నవ్వుతూ. ఆత్మీయంగా తన్నల్లుకుపోయిన ఆమెతో “నిన్నడిగితేలాభంలేదు నీకిష్టమయినది నేతెస్తాను రేపు” అంటూ ఆ గదిలో లైటును ఆపివేశాడు. అదే చివరి రాత్రని ఇద్దరికీ తెలియదు.

మర్రోజు ఆఫీసునుంచి వస్తుంటే సిద్ధార్థని లారీ గుద్దేసి వెళ్లిపోయింది. అతనక్కడికక్కడే కళ్లుమూశాడు. ఆ విషయం విన్న మీరా, పరంధామయ్యా, అన్నపూర్ణమ్మగార్లు అచేతనులయ్యారు. శవాన్ని చూస్తూనే మీరా స్పృహ కోల్పోయింది.

పరంధామయ్యా - అన్నపూర్ణమ్మగార్లకి నోట మాట రావటంలేదు. సిద్ధార్థ చనిపోయాడంటే నమ్మలేకపోతున్నారు. చిలిపిగా... గారాబంగా... వినయంతో అతనింకా తమ కళ్లముందున్నట్లే వుంది. నమ్మినా నమ్మకపోయినా కాలం వాళ్లకోసం ఆగదు కదా!

జరగాల్సిన కార్యక్రమాలన్నీ బంధువులు దగ్గరుండి జరిపించారు. ఆరోజుకు సిద్ధార్థ చనిపోయి వారం అయ్యింది. అన్నపూర్ణమ్మగారు బయటకు ఏడ్చి కొంచెమన్నా బరువు దింపుకుంటున్నారు. పరంధామయ్యగారు దుఃఖాన్ని దిగమింగుతున్నారు. నిస్తేజంగా... నిర్వికారంగా చూడటం తప్ప... మీరా అత



మ పోయినప్పటినుంచి ఒక్కమాట కూడా మాట్లా డలేదు.

ఆరోజు పరామర్శించడానికి ఎవరో వచ్చారు. మళ్లీ అన్నపూర్ణమ్మగారి శోకం కట్టతెగిన ప్రవాహ మే అయ్యింది.

"ఆనాడు సిద్ధార్థుడు భవ భోగాలని త్యజించి అందర్నీ వదిలిపోయాడు. ఆ పేరు పెట్టుకున్నందు కు మా సిద్ధార్థ మమ్మల్ని వదిలి అర్ధాంతరంగా వెళ్లిపో యాడు.

మనవడు పుట్టబోతున్నాడనే అనుకొన్నాం కానీ ఇలా వాడ్ని మాకు మిగిల్చి వీడు వెళ్లిపోతాడనుకోలే దు". అన్నారు రుద్ధమయిన గొంతుతో.

అక్కడ వున్నవారందరూ స్తంభించిపోయారు. అప్పటిదాకా ఈ విషయం తెలియని మీరా తల్లిదం డ్రులు విస్మయంతో స్థాణువులయ్యారు. సిద్ధార్థ మర ణమే వాళ్లకి పెద్దదెబ్బయితే ఇప్పుడు మీరా గర్భవతన్న విషయం వారిని మరింత కృంగ దీసింది. కానీ ఎవ్వరూ ఏమీ మాట్లాడలేదు. ఎవరి ఆలోచనల్లో వాళ్లు నిశ్శబ్దంగా వుండిపోయారు. మీరా తండ్రి గోపాలకృష్ణయ్యగారు మంచి వ్యవహారదక్షుడు.

ఆరోజుకి సిద్ధార్థ చనిపోయి నెలరోజులయ్యింది. ఆ ఇంట్లో వ్యక్తులు దుఃఖం నుండి తేరుకోవాల్సింది పోయి రోజురోజుకి కృంగిపోతున్నారు. కూతుర్ని త మతో తీసుకెళదామని నెలరోజుల్నించీ మీరా తల్లిదం డ్రులు అక్కడే వున్నారు. ఆరోజు గోపాలకృష్ణయ్య గారు మీరా గదిలోకి వెళ్లి

"చూడమ్మా జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇలా దుఃఖంతో ఎంతకాలం?" అన్నాడాయన...

"...."

"నీ బాధ నేనర్థం చేసుకోగలను. కానీ నీ ఆరోగ్యం గురించి కూడా చూడాలి కదా! ఈ రోజు ఆస్పత్రికి వెళ్దాం. రెడీ అవ్వు"అని చెప్పి వెళ్లిపోయాడు.

ఆరోజే మీరా అన్నయ్య రాఘవ ఊరి నుంచి వచ్చాడు. అతనితో ఓ గదిలో కూర్చుని మాట్లాడసా గాడు.

"రాఘవా! మీరాకిప్పుడు మూడోనెల. నీవేవుం టావు. సిద్ధార్థ పోయిన దుఃఖంలో వున్న మనకిది పెద్ద దెబ్బే. ఇరవై ఏళ్ళకే దాని జీవితంలో అన్నీ ముగి సాయి.

ఇప్పుడీ బిడ్డ పుడితే దానికిక పునర్వివాహానికి అవ కాశం వుండదు. దాని జీవితం అడవిలో కాచిన వెన్నె లే అవుతుంది. అందుకని అబార్షన్ చేయిద్దామనుకు ంటున్నాను. నీ అభిప్రాయం ఏమిటి"? అడిగాడా యన.


'మీరు చెప్పింది నిజమే! కాని మీరాకి ఈ విషయ ం చెప్పారా'! అన్నాడు.

'లేదురా! ముందే చెప్పితే ఈ స్థితిలో ఒప్పుకోద ని చెప్పలేదు. ఏదో చెకప్ అని చెప్పి తీసుకెళ్లి జరిపించే ద్దాం'.

'మరి మీరా మామగారికీ, అత్తగారికీ చెప్పారా'? అన్నాడు సందేహంగా.

'ఎంత అమాయకుడివిరా' ఇప్పుడే వాళ్లకి చెపి తే వాళ్లు ఒప్పుకుంటారా? పని జరిగిపోయాక దాన

కాన్వాస్



"ఓ వలభై మీటర్ల కాన్వాస్‌గుడ్డ ఇయ్యవయ్యా"

"ఏం సార్ లారీ ఏమైనా కొన్నారా?"

"లారీకొంటేగానీ కాన్వాస్‌గుడ్డ అమ్మవా?"

"అంతగుడ్డ ఏం చేసుకుంటార్ సార్?"

"మా ఇల్లు కారుతోంది. పైన కప్పడానికి లేవ య్యా" అంటూ అసలు సంగతి చెప్పాడు.

ంతట అదే తెలుస్తుంది. అప్పుడిక వాళ్లేమీ చేయలేరు. అని మాట్లాడుతున్నఆయన సంభాషణంతా యా దృచ్ఛికంగా అటువైపు వచ్చిన అన్నపూర్ణమ్మగారువి నడం జరిగింది. ఆవిడ దిగ్భ్రాంతితో అలా నిల్చుండి పోయింది. వెంటనే తేరుకుని పరంధామయ్యగారి దగ్గరకు వెళ్లి

"ఇది విన్నారా!" అంటూ తను విన్నదంతా ఆయనకు చెప్పింది. "అయినా వాళ్లు మనకింత ద్రో హం తల పెడతారా? ఇప్పుడే వెళ్లి అడుగుతాను ఇదేం న్యాయమని?" అక్కడ్నుంచి ఆవేశంగా వెళ్ళబోయి ందావిడ. "ఆగు పూర్ణా"అని ఆమెను వారిస్తూ

"అన్నిటికీ ఆవేశం పనికిరాదు. నువ్వు చెప్పిన దాన్ని బట్టి చూస్తే మీరాకి అబార్షన్ గురించి తెలియ దు కదా!

మీరా అభిప్రాయం కూడా తెలుసుకోనీ" అ న్నారాయన సాలోచనగా. లోకాన్ని చదివిన అనుభవ జ్ఞుడాయన.

"మీరా అభిప్రాయం కూడా ఇదే అయితే మనకి వంశాంకురం లేకుండా పోవటానికి మీరు ఒప్పుకుం టారా? ఈ దుర్మార్గం ఆపరా" అంది ఆందోళనగా

"పూర్ణా మీరానిర్ణయం కూడాఅదేఅయితే.. త నను శాసించే అధికారం మనకెక్కడిది". అన్నారా యన భారంగా.

"వీల్లేదు. ఇలా జరగటానికి వీల్లేదు. నేను ఒప్పు కోను" అని ఏడుస్తున్న ఆమెను ఓదారుస్తూ—

"ఊరుకో పూర్ణా! చెట్టంత కొడుకు పోతేనే వి ధి వైపరీత్యంగా చూస్తూ ఊరుకున్నాం. ఈ భవ బంధాలన్నీ అశాశ్వతం. ఎలా జరగాలని వుంటే అలా జరుగుతుంది". అన్నారాయన వైరాగ్యంగా ఆమె త ల నిమురుతూ.

మర్నాడు గోపాలకృష్ణయ్యగారు మీరా గదిలోకి వెళ్లేసరికి అన్నపూర్ణమ్మ గారు అక్కడే కూర్చుని వున్నారు.

"మీరా! ఈరోజన్నా ఆస్పత్రికి వెళదాం రెడీ అవ్వమ్మా!"అన్నరాయన.

"........."


"దేనికన్నయ్యగారూ?" అని ప్రశ్నించింది అ న్నపూర్ణమ్మగారు ఏమీ తెలియనట్లు.

"ఏంలేదమ్మా? అమ్మాయి బాగా నీరసంగా కనపడుతోంది. ఒకసారి చెకప్ చేయిద్దామని" అన్నా రాయన.

"ఈ సమయంలో అది సహజం అన్నయ్యగారు .అయినా అబ్బాయిపోయి నెల కూడా దాటలేదు. ఈ దుఃఖంలో అమ్మాయి బయటకెలా రాగలుగుతు ంది. మా డాక్టర్ని ఇంటికే పిలిపించి చూపిస్తాను లెండి" అంది తెలివిగా.

ఆమె సమాధానానికి ఓ క్షణం తికమక పడ్డాడు. ఇక అసలు విషయం చెప్పాల్సిన ఆవశ్యకత కనిపించిందా యనకి. అందుకే నవ్వు చెప్తున్నట్లుగా మెల్లిగా విషయం చెప్పారు. అప్పటిదాకా నిశ్శబ్దంగా వీరి సం భాషణ వింటున్న మీరా నిశ్చేష్టగా చూస్తుండిపోయిం ది. ఈ సంఘటన ఆమె కలలో కూడా ఊహించలేదు . సిద్ధార్థ పోయిన దుఃఖం నుంచి ఆమె ఇంకా తేరుకో లేదు. దిగ్భ్రాంతితో మౌనంగా వుండిపోయింది. అ న్నపూర్ణమ్మగారిలో మీరా మౌనం ఎన్నో శంకలను రేపింది.

"మీరా! నీ నిర్ణయం ఏమిటమ్మా?" అందావిడ ఆతృతతో.



# నాయని కృష్ణకుమారి సన్మాన సంఘం

వివిధ తెలుగు సాహిత్య శాఖల్లో నలభయ్యేళ్లుగా నిర్విరామ కృషి చేస్తున్న విదుషి నాయని కృష్ణకుమారి గారు. ప్రాచీన పద్ధతిలో ప్రౌఢంగానూ, ఆధునిక మార్గంలో గాఢ భావుకతతోనూ కవితా రచన చేసిన విద్వత్కవయిత్రి. ఈమె భాషా, సాహిత్య, జానపద విజ్ఞానాలపై ఈమె చేసిన పరిశోధన తరవాత పరిశోధకులకు మార్గదర్శకమయింది. వీరు కథలు రాశారు. నాటికలు కూడా రచించారు. కవితాత్మక వచనంలో ఈమె రచించిన కాశ్మీర దీప కళిక తెలుగు సాహిత్యంలోనే 'ట్రావెలాగ్' అనే ప్రక్రియకు కొత్త ఒరవడి దిద్దింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రాచార్యులుగా 1990 మార్చిలో పదవీ కాలం పూర్తవుతుంది.

ఈ సందర్భంగా ఆమె సాహిత్య సంస్కృతులకు అందించిన సేవలకు సంతోషాన్ని కృతజ్ఞతనూ వ్యక్తీకరించటం సముచితమని భాషా సాహిత్యాభిమానులు భావిస్తున్నారు.



ఆమె రచనలను వివరిస్తూ, వ్యక్తిత్వాన్ని పరిచయం చేస్తూ మార్చి నెలాఖరుకు ఒక సావనీరు తేవాలనీ, ఆమె విలువైన అముద్రిత రచనలను అచ్చేయ్యాలనీ, ఆమె గౌరవార్థం ఒక పరిశోధక వ్యాస సంకలనాన్ని ప్రచురించాలని కొందరు మిత్రులు సమావేశమై నిర్ణయించుకున్నారు. ఈ పనుల కోసం నాయని కృష్ణకుమారి సన్మాన సంఘం, సన్నాహక కమిటీగా ఏర్పడ్డారు. ఈ రోజుల్లో ఇట్లాంటి పనులకు ఆర్థిక వనరులు చాలా అవసరం అని అందరికీ తెలిసినదేనని అయితే సత్సంకల్పంతో ప్రారంభించిన మంచి పనులకు తెలుగు సాహిత్య లోకం ఎప్పుడూ సహకారాన్ని అందిస్తూనే ఉంటుందన్న ఆశాభావాన్ని ఈ సంఘం కన్వీనర్ శ్రీ వేమూరి రామారావు వ్యక్తపరిచారు.

ఆ నమ్మకంతోనే వ్యవధి తక్కువ ఉన్నా ఈ పనికి పూనుకుంటున్నాము. కృష్ణ కుమారి గారి మిత్రులూ, బంధువులూ, శిష్యులూ, అభిమానులూ తమకు భారం అనిపించని విధంగా తగిన ఆర్థిక సహకారంతో పాటు ఇతర విధాల సలహా సహకారాలను కూడా అందించవలసిందిగా అభ్యర్థిస్తున్నాం.

వేమూరి రామారావు,
కేరాఫ్: తెలుగు భవనం, తెలుగు విశ్వవిద్యాలయం
హైదరాబాదు—500 007

అన్న అడ్రసుకు ఆర్థిక హస్తాలందించే వారు మనియార్డరును పై అడ్రసుకే ఆ పేరుమీదే పంప వచ్చునని, చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు కోశాధికారి,

నాయని కృష్ణకుమారి సన్మాన సంఘం అని రాసి పై అడ్రసుకే పంపవచ్చునని ఆయన విజ్ఞప్తి చేశారు.

"నీ మౌనం మీ నాన్నగారి నిర్ణయానికి ఆమోదమా?" అందామె వేదనగా. మీరా! పాతికేళ్లు మా కంటి వెలుగుగా మెలిగిన మా బిడ్డ ఇకమాకు లేడు. కనీసం వాడి వారసుడినన్నా మా కివ్వు తల్లీ. నువ్వు మళ్లీ పెళ్లి చేసుకుంటావు. పిల్లల్ని కంటావ్. అప్పుడు నీకు భర్తా, పిల్లలువుంటారు. కానీ మాకోసంఎవరు వుంటారు? వృద్ధాప్యంలో మేమెవరికోసం బ్రతకాలి? అందుకే తల్లీ? బిడ్డని కని మాకివ్వు. నిన్ను పునర్వివాహంచేసుకోవద్దని మేము అనడం లేదు. నీ జీవితం అడవి కాచిన వెన్నెల కావటం మాకు ఇష్టంలేదు. అది మాకు క్షోభగానే వుంటుంది. కాని మా వంశాంకురాన్ని.. బిడ్డని కని మాకివ్వు.. మాజీవితాన్ని నడిపించడానికి ఆ చిన్నిజీవికి ప్రాణ భిక్ష పెట్టు..

ఆ బిడ్డ నీ జీవితానికి ఏమాత్రం ప్రతిబంధకం కాకుండా చూసే పూచీనాది. మాకు జీవితాన్ని ప్రసాదించు తల్లీ"! అంటూ దుఃఖాన్ని ఆపుకోలేక అక్కణ్నించి వెళ్లిపోయింది.

సంభాషణకిది సమయం కాదన్నట్లు గోపాలకృష్ణయ్యగారు కూడా నిష్క్రమించారు. ఆ యింట్లో రెండు రోజులు నిశ్శబ్దంగా గడిచిపోయాయి. మీరా నిశ్చలత్వం చూస్తుంటే... గోపాలకృష్ణయ్యగారు అబార్షన్ ప్రసక్తి ఆమె దగ్గర తెచ్చేధైర్యం చేయలేకపోతున్నారు. అందుకే కొడుకుని పిలిచి మీరాతో మాట్లాడమని పంపారు. రాఘవ వెళ్లేసరికి మీరా గార్డెన్లో కూర్చుని దీర్ఘాలోచనలో వుంది.

"ఏమిటమ్మా! ఒంటరిగా కూర్చుని ఆలోచిస్తున్నావు?" అన్నాడురాఘవ.

"రా అన్నయ్యా! ఏమీలేదు" అంది.

ఓ అయిదు నిముషాల నిశ్శబ్దం తరువాత...

"అబార్షన్ విషయమై ఏం నిర్ణయించుకొన్నావమ్మా!" అన్నాడు.

"ఇందులో సిగ్గుపడి మొహమాటం పడనవసరం లేదమ్మా" అన్నాడు.

"నా మౌనం సిగ్గుపడి కాదన్నయ్యా! ఎలా చెప్పాలా అని ఆలోచిస్తున్నాను. నాన్నగారు ఈ ప్రస్తావన తెచ్చిన రోజునుంచి... నేను ఆలోచిస్తున్నాను".

"నాన్నగారి అభిప్రాయంతో నేను ఏకీభవించడం లేదనే విషయం నీకు చెప్పి నాన్నగారితో చెప్పిద్దామనుకొంటుంటే నువ్వే ఈ ప్రస్తావన తెచ్చావు ఆయన మనస్సు నొప్పించకుండా ఆయన్ని కన్విన్స్ చెయ్యగల సమర్థుడవు నువ్వేనన్నయ్యా" అంది.

"ఆయన నీమంచి కోరే కదమ్మా అన్నాడు" బాధగా.

"నాకు తెలుసన్నయ్యా! కన్నకూతురి జీవితం ఇలా అయినందుకు ఆయన ఎంత క్షోభిస్తున్నారో... నేను ఆయన్ని తప్పుపట్టడంలేదు". అంది వేదనగా.

"కానీ మీరా! నీ నిర్ణయంతో నీ ముందు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నావేమో....?"

"లేదన్నయ్యా! నేనన్నీ ఆలోచించే ఈనిర్ణయానికివచ్చాను. నేను తీసుకొన్న ఈ నిర్ణయం వల్ల నాకు జీవితంలో తప్పు చేశానేమో అన్న బాధవుండదు. రవ్వంత సుఖాన్ని వదులుకుంటే కొండంతసంతృప్తి నా సొంతమవుతుంది" అంది మంద్రంగా.

"మీరా! నీ వయస్సు కేవలం ఇరవై. జీవితపు మొదటి దశలోనే వున్నావు. జీవితాన్ని ఏమి అనుభవించావు? ఈ వయస్సు ఆవేశపు ఆలోచనతో ఏ నిర్ణయం తీసుకున్నా అది రేపు నీ జీవితానికి ప్రతిబంధకం అవుతుంది. నా మాటవిని అబార్షన్ చేయించుకో నువ్వు మళ్లీ పెళ్లి చేసుకోవచ్చు" అని చెబుతున్న తనని.

"అన్నయ్యా"! అని వారింపుగా పిలిచింది.

"నేను తనతో జీవితం పంచుకొంది మూడు సంవత్సరాలే కావచ్చు. కాని అతని జ్ఞాపకాలతో నేను జీవితమంతా బ్రతకొచ్చు. అతని తలపులతో నేను ఇంకెవరిని వివాహం చేసుకొన్నా వారికి న్యాయం చేయలేను. అట్లా చేస్తే మానసిక వ్యభిచారం చేసినట్లే అవుతుంది". అంది దృఢంగా అదే తన నిర్ణయమయినట్లు.

"నేను తీసుకున్న ఈనిర్ణయం మీకు బాధ కల్గించవచ్చు. కానీ అత్తమామల స్థానంలో నువ్వుండి ఆలోచించు అన్నయ్యా"! అంది అర్థింపుగా మీరా.

తన కళ్లముందే పుట్టి, చిలిపిగా... అల్లరిచేస్తూ వుండే మీరాలో ఎంత విశ్లేషణ.... తనముందే ఎంతో ఎత్తుకు ఎదిగిపోయిన చెల్లెలి ఔన్నత్యానికి మనస్సులోనే మౌనంగా జోహార్లు అర్పించాడు.

అదే గార్డెన్లో కూర్చుని ఈ సంభాషణంతా విన్న అన్నపూర్ణమ్మా, పరంధామయ్యగార్ల మనసుల్లో ముసిరిన చీకటిని చీల్చుకుంటూ వారి మనస్సుల్లో ఆశలా నీలాకాశం నుండి చిరుతారక తళుక్కుమని మెరిసింది.